

8లో




మంగళవారం 7-10-2025 | పేజీలు: 8

# కాలుష్య కాగజ్ నగర్




- పేపర్ మిల్స్ లాభం కోసం ప్రజల ప్రాణాలు ప్రమాదం!
- ప్రజల ప్రాణాలు తాకట్టు పెట్టిన సిర్పూర్ పేపర్ మిల్స్ - యాజమాన్యం,
- ఇకనైనా అధికారులు మేల్కొవాలి అని స్థానిక ప్రజలు ఆగ్రహం





# రైతు ప్రయోజనాల కోసమే కపాస్ కిసాన్ యాప్

సందేహాలకు సలహాలకు రైతు లు టోల్ ఫ్రీ నెంబర్ 180059 95779 కు కాల్ చేయాలి

2లో




# రసవత్తరంగా సిర్పూర్ స్థానిక ఎన్నికలు

కాగజ్‌నగర్ రూరల్: సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)

సిర్పూర్ నియోజకవర్గంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయంగా రసపవిత్రంగా మారుతున్నాయి. ఊహించని మలుపులు, కొత్త సమీకరణాలు, అనూహ్య నిర్ణయాలు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ప్రధాన పార్టీలు బలపరీక్షలో నిమగ్నమై ఉండగా, ప్రజల మధ్య చర్చలు జోరుగా సాగుతున్నాయి. "ఈసారి ఎవరు ముందుంటారు. ఎవరి వ్యూహం వర్కౌట్ అవుతుందో?" అంటూ గ్రామాగ్రామంలో చర్చలు తారస్థాయికి చేరాయి. ఒకవైపు అధికార పార్టీ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని శ్రమిస్తుంటే, మరోవైపు ప్రతిపక్షం ప్రజాభిప్రాయాన్ని తమవైపు తిప్పుకునేందుకు నూతన వ్యూహాలతో ముందుకు సాగుతోంది. యువతలో వ్యతిరేక భావనలు, కొత్తగా ఎదుగుతున్న నేతల ప్రభావం, వర్గాల మధ్య సమీకరణాలు ఇవన్నీ కలసి పోటీని మరింత ఉత్కంఠభరితంగా మారుస్తున్నాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్లు కేటాయించిన నేపథ్యంలో, సిర్పూర్ నియోజకవర్గంలో అనుకోని రీతిలో రిజర్వేషన్లు మారిపోవడంతో స్థానిక రాజకీయ సమీకరణాలు తారుమారయ్యాయి. ముందు నుంచీ కష్టపడి ప్రజా మద్దతు సంపాదించిన పలువురు నేతలకు అవకాశాలు దూరమవ్వగా, కొత్తగా రిజర్వ్ అయిన సీట్లపై హైకోర్టు తీర్పు కోసం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. హైకోర్టు తీర్పు వస్తే రిజర్వేషన్లు మారుతాయా, ఎవరికీ అవకాశం దక్కుతుంది. ఎవరికి దూరమవుతుంది. అనే చర్చలు ఇప్పుడు ప్రతి వేదికలో వినిపిస్తున్నాయి. మొత్తానికి, ప్రజల మధ్య ఉత్కంఠ, పార్టీల మధ్య వ్యూహాలు, రిజర్వేషన్ల అనిశ్చితి ఇవన్నీ కలసి సిర్పూర్ స్థానిక ఎన్నికలను అసలైన రసపవిత్ర పోటీగా మలుస్తున్నాయి.

# రానున్న ఎన్నికలకు పూర్తిగా సంసిద్ధమై ఉండాలి

- ఎన్నికల నియమావళి నిబంధ నలపై సిబ్బందికి సూచనలు
- ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్ర శాంత వాతావరణంలో జరిగే లా చర్యలు చేపట్టాలి
- మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియ మ నిబంధనలు పాటించాలి
- జిల్లాలో ఇదివరకే చెక్ పోస్ట్ ల ఏర్పాటు
- అక్రమంగా డబ్బు, మద్యం, ఇ తర ఎన్నికలను ప్రభావితం చే సే బహుమతుల రవాణా నిషే ధం
- సమస్యలను సృష్టించే వారిని, రౌడీలను, సస్పెక్టను బైండోవ ర్ చేయాలి
- శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2లో



# ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతలతో సమావేశం

**ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి**



**నిర్మల్, అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):** ఈరోజు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సాధించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర ఎక్సైంజ్ పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు హైదరాబాదులోని రవీంద్ర భారతి లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలతో సమావేశం అయ్యారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల్లో పార్టీకి బలమైన అభ్యర్థులను నిలబెట్టి ఎంపీటీసీలో జెడ్పిటిసి లను జడ్పి చైర్మన్ లను సర్పంచ్ లను గెలిపించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఈ సమావేశం లో మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి , మాజీ మంత్రివర్యులు హల్లుల్ల మాజీ మంత్రివర్యులు అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి , పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణ, నిర్మల్ జిల్లా, ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు , విశ్వ ప్రసాద్ రావు , ఏమ్మెల్సీ దండే విఠల్ , బైంసా మార్కెట్ చైర్మన్ ఆనందురావు పటేల్ , మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, రాథోడ్ బాపురావు, సోయం బాపురావు, ఆత్రం సక్కు,ఆదిలాబాద్, బోథ్, ఇన్చార్జి లు కందే శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అజ్మీరా శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# రైతు ప్రయోజనాల కోసమే కపాస్ కిసాన్ యాప్

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** రైతు ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను ఏర్పాటు చేసిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్, నిర్మ ల్, జిల్లాలోని వ్యవసాయ , మార్కెటింగ్ శాఖాధికారులకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ పైన , కౌలు రైతు ల రిజిస్ట్రేషన్ చేయుట పై అవ గాహన, శిక్షణా కార్యక్రమం సో మవారం ఆదిలాబాద్ ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ము ఖ్య అతిథిగా పాల్గొని పలు అంశాలపై సూచనలు, సలహా లు చేశారు. 2025-26 పంట సంవత్సరంలో ఎం ఎస్ పి క్రిం ద సి సి ఐ కి పత్తి అమ్మదాని కి, గూగుల్ ప్లే స్టోర్ ఆపిల్ ఐఓ ఎస్ స్టోర్ లో అందుబాటు లో ఉన్న "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ డౌన్లోడ్, అనుసరించా ల్సిన మూడు సాధారణ పద్ధ తులు కపాస్ కిసాన్" యాప్ డౌన్లోడ్ చేయండి, మొబైల్ నం బర్ ఓటిపి ద్వార లాగిన్ అ వ్వండి, సిసిఐ వద్ద ఎం ఎస్ పి క్రింద పత్తి అమ్మకానికి స్లాట్ బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. కాటన్ కార్పొరే షన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిసిఐ) ద్వారా పత్తి రైతుల ప్ర యోజనాల కోసం జారీ చేయ బడిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) పథకం క్రింద ప్రయోజ నాలను పొందడానికి అందరు పత్తి రైతులు "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చే సుకోవడానికి రైతులకు అవ గాహన కల్పించాలని, దీనిపై పూర్తి సిబ్బంది శిక్షణ కార్యక్ర మంలో పూర్తి గా అవగాహన చేసుకొని , రైతులకు సహయ సహకారాలు అందించాలని అన్నారు.రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అధి కారి పద్మావతి కాపాస్ కిసాన్ మొబైల్ యాప్ పై పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయ శాఖ అధికారుల కు అవగాహన కల్పించారు . కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ ఈ ఏడాది పంట విక్రయా నికి సంబంధించి మార్పులు , చేర్పులు చేయడం జరిగిందని, పత్తి కొనుగోలుకు సీసీఐ కొత్త నిబంధనలను ఏర్పాటు చేసిం దని, రైతుల వివరాలు, స్లాట్ బుకింగ్ కూడా చేసుకోవలసి ఉన్నందున ఈ నిబంధనల వల్ల రైతులు ఇబ్బంది పడే అవ కాశం ఉండటంతో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు పూర్తి అవగాహన కల్పించాల ని అన్నారు. పత్తి కొనుగోళ్లలో అక్రమాలను నివారించేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా(సీసీఐ) కొత్త విధానంతో ఈ సీజన్ రైతులు పంట అ మ్ముకునేందుకు తమ వివరా లు, పంట సాగుకు సంబంధిం చిన పూర్తి వివరాలు నమోదు చేసి కపాస్ కిసాన్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుచి డౌన్ లో డ్ చేసుకొని ఆ తర్వాత రైతు పేరు, జండర్, డేట్ ఆఫ్ బర్త్, క్యాస్ట్, అడ్రస్, ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్ తో రిజిస్టర్ అ వ్వాలని, అనంతరం ఏ మార్కె ట్లో పత్తి అమ్మాలనుకుంటు న్నారో ఆ వివరాలు ఎంటర్ చేయాలని,భూమి సొంతమా, కౌలుదారా, పట్టాదారు పాస్ బుక్ నెంబర్, సర్వే నెంబర్, కౌ లత రకం, రైతుకు ఉన్న మొ త్తం భూమి, పత్తి సాగు విస్తీ ర్ణం, పంట రకం లాంటి వివరా లు ఇవ్వాలని, రైతు ఆధార్ కార్డు, పాస్‌బుక్, రైతు ఫొటో ను యాప్‌లో అప్‌లోడ్ చేయా ల్సి ఉంటుందన్నారు. వీటన్నిం టితో కపాస్ కిసాన్ యాప్ ద్వా రా స్లాట్ బుక్ చేయాలని, మా ర్కెట్, తేదీ, టైమ్‌లోనే రైతుకు సంబంధించిన పత్తి కొనుగోళ్ల ను అనుమతి , సెంటర్ల వద్ద రై తులు వెయిట్ చేయాల్సిన ప రిస్థితి తప్పుతుందన్నారు. స్మా ర్టఫోన్, వ్యవసాయ అధికారు ల వద్ద స్లాట్ బుక్ చేసుకోవచ్చు న్నారు.సందేహాలకు, సలహా లకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 కు కాల్ చే యాలనీ అన్నారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, మార్కెటింగ్ అధికా రి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామి, పాల్గొన్నారు.






# కుమ్రం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వం

**ఫలించిన ఎం ఎల్ ఏ బొజ్జు పటేల్ ప్రయత్నం**

**ఖానాపూర్ అక్టోబర్ 6( ప్రజా జ్యోతి):** గిరిజన ఆదివాసి ఆరాధ్య దైవం కొమరం భీమ్ వర్ధంతిని రాష్ట్ర పండగ గుర్తించడం దీనికి ఎమ్మెల్యేబొజ్జు పటేల్ చేసిన ప్రయత్నం ఫలించడం శుభసూచకం జల్.. జంగల్.. జమీన్ పై హక్కుల కోసం నిజాం సర్కార్ కు ఎదురొడ్డి సాయుధ పోరాటం చేసి వీరమరణం పొందిన గోండు వీరుడు కుమ్రం భీం వర్ధంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. ఆదివాసులకు ఆరాధ్య దైవమైన కుమ్రం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిని ముఖ్య మంత్రి అంగీకరించి ఈ నెల అక్టోబర్ 7 మంగళవారం అశ్వయుజ మాసం పౌర్ణమి రోజున కుమ్రం భీం వీరమరణం పొందిన పుణ్య భూమి జోడే ఘాట్ లో జరిగే వర్ధంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణారావు , మంత్రి సీతక్క లకు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేరిందని గిరిజన ఆదివాసులు సంతోషం వ్యక్తం చేశారు

## సోన్ మండలంలోని గంజాల్ గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది సందర్భంగా విజయ దశమి ఉత్సవం

**సోన్, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):** హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఆర్ ఎస్ ఎస్ నిర్మల్ నగర సహా బౌద్ధిక్ ప్రముఖ్ సాడిగే హరికృష్ణ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ గంజాల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విజయదశమి ఉత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బైండ్ల సాయిలు, ఖండ కార్యవాహ ఆకారపు చిన్నయ్య , స్వయంసేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధికారులు ఎన్నికల విధులు నిబద్ధత తో నిర్వహించాలి




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీలకు సంబం ధించిన 2వ సాధారణ ఎన్నిక ల నేపథ్యంలో, సోమవారం జి ల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణలో కీలకమైన రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు) స్టేజ్- అసిస్టెం ట్ రిటర్నింగ్ అధికారులు (ఏ ఆర్వోలు) అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై, ఎన్నికల నిర్వహణలో పాటించవలసిన నియమాలు, ప్రామాణిక ప్రక్రి యలు , బాధ్యతల పై దిశా నిర్దే శం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిఎల్ బి రాజేశ్వర్ , డిపివో రమేష్, డి ఎల్ పి ఓ ఫణీంద్ర, శిక్షణా నిర్వాహకులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, "ఎన్నికల ప్రక్రి య పారదర్శకంగా, నిష్పక్ష పా తంగా, శాంతియుతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యం అ న్నారు. అధికారులు వారి విధు లను పూర్తి నిబద్ధతతో నిర్వ హించాలని" అన్నారు. ఈ శిక్ష ణా కార్యక్రమం ద్వారా అధికా రులకు పూర్తి స్థాయిలో అవగా హన కలుగ జేయడమే ఉద్దేశ్య మని తెలిపారు. మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపిద్దాం

- బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ ని యోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్
- సిరికొండ మండలంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీ జేపీ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భూక్యా జాన్సన్ నాయక్



**ఇచ్చోడ రూరల్, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు అంతా సిద్ధంగా ఉండా లని ఖానాపూర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూ క్యా జాన్సన్ నాయక్ అన్నారు. సోమవారం ఖానాపూర్ నియో జకవర్గం సిరికొండ మండలం చిమన్ గుడి, ఫకీర్ నాయక్ తండాలో పర్యటించి స్థానిక బి ఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల కు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వా రికి జాన్సన్ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభు త్వ హయాంలో రాష్ట్రంలో ప్ర తి ఇంటికి సంక్షేమం. ప్రతి గ్రా మం అభివృద్ధి లక్ష్యంతో పాల నను కొన సాగించిందని ఇప్పు డు అబద్ధపు 420 హామీలు ఇ చ్చి అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని, రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీ మా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాలలో అను నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమరం భీం వర్ధంతిని విజ యవంతం చేయండి

**ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్**

**కుమరం భీమ్ వర్ధంతి పోస్టర్లు విడుదలచేసిన ఎంపీ జి. నగేష్**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** జోడేఘాట్ లో జరిగే కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ కోరారు. జోడేఘాట్ లో నిర్వహించే గిరిజనుల ఆరాధ్య దైవం కొమరంభీమ్ 85 వ వ ర్ధంతి పోస్టర్లను అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి సోమవారం ఆ దిలాబా ద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ వారి స్వగృహం అదిలా బాద్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమంలో వారి తో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబ ర్ తాటి పెల్లి రాజు, గిరిజన సం ఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ 5-17 వయసు వారికీ ఉచితం



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** ఇకనుండి ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ సేవను 5 నుండి 17 ఏ ళ్ల లోపు వయసున్న పిల్లలకు ఏడాది పాటు ఉచితంగా అం దించనున్నట్లు కేంద్రా ఎలక్ట్రా నిక్స్ ,ఐ.టి శాఖ ఒక ప్రకటన లో తెలిపింది. ఐదేళ్ల బయో మెట్రిక్స్ సరిగా రాని వేలిము ద్రలు వారికి ఏడాది పాటు 5- నుండి 17 మండేటోరీ బయో మెట్రిక్ అప్డేట్ ఎంబియు కొర కు మధ్య మరోసారి ఫోటోను, ఇతర సమాచారాన్ని అప్డేట్ చే యాల్సి ఉంటుంది. ఈ 5-17 ఏళ్ల మధ్య వయసు ఉన్న పిల్ల లందిరికి ఈ సేవ లను ఉచితంగా అందించాలని నిర్ణయించి నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అది దాటినా వారందిరికి ఇక నుండి రూపాలు 125/- వసూలు చేస్తారని చెప్పారు. 17 ఏళ్ళలోపు పిల్లల బయో మెట్రిక్ అప్డేట్ (ఎంబియూ ) కు అక్టోబర్ 1 నుండి ఎలాంటి రుసుము తీసుకోవడం లేదు అని యూ.ఐ.డి.ఏ.ఐ తెలిపిం ది. జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని గమనించి తమ ఆధార్ స ర్వీస్ లను ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.



# బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాం నివాసి

**సారంగాపూర్ అక్టోబర్ 6 (ప్రజాజోతి):** భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కరిపే విలాస్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని బిజెపి శాసనసభ పక్షనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా కరిపే విలాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని. పూర్తి నిబద్ధత క్రమశిక్షణ అంకితభావంతో బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రజల పక్షాన ఉంటానని నాకు బాధ్యతలు అప్పగించిన బీజేపీ పార్టీ అధ్యక్షులు కు కార్యకర్తలు కు కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుర్జాపూర్ లో బెలీ పూజ

**ఖానాపూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సూర్జా పూర్ శ్రీ శ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వయంభు దేవాలయంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి అర్చకులు కోటపల్లి హనీష్ ఆచార్య నితిష్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది నిత్య హవనం బలిహరణం అఖండ హారతి తో పాటు యజ్ఞచార్యులు శ్రీమాన్ చక్రపాణి నరసింహామూర్తిచే దోపుకథ హరికథ కాలక్షపం కొనసాగింది ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి స్వామి కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి తీర్థప్రసాదాలు వితరణ జరిపించి స్వామి కృపకు పాత్రులు అయ్యేలా కృషి చేశారు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఆలయంలోని బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి నేడు మంగళవారం రాత్రి జాతర మహా రథోత్సవం కార్యక్రమాలు జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది వివిధ జిల్లాలతో పాటు పక్క రాష్ట్రాల భక్తులు పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకునే కార్యక్రమానికి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ప్రకటనలో తెలిపారు





# కేశవ్ పట్నం గ్రామస్తుని పై పిడి యాక్ట్ నమోదు పట్ల అటవీ సి బ్బంది హర్షం

జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండలంలోని కేశవ పట్నం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపై పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేయడం పట్ల అటవీ శాఖ అధికారు.అటవీ అధికా రులపై, పోలీస్ ఆదికారులపై దాడులు చేసిన నిందితుల పై కేసు నమోదు చేసి అలాగె ఒక కేశవపట్నం గ్రామస్తుడు అల్తా ఫ్ పై పిడి యాక్ట్ కేసు నమోదు చేసినందుకు జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఎస్పీకి ఫారెస్ట్ రేంజ్ ఆఫీ సర్స్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీస ర్స్ అసోసిషన్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాం టి సహాయ సహకారాలు ఎప్ప టికి అటవీ శాఖకి ఉండాలని ఆశిస్తున్నట్లు గా తెలిపారు. పి డి యాక్ట్ పెట్టడానికి సూచన లు ఇచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి కి అటవీ శాఖ అధికా రులు కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న పనుల ను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కు దెబ్బతిన్న పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాఆదేశించారు. జిల్లా కేంద్రం లోని ఖానాపూర్, తిరుపల్లి, బొక్కలగూడ, భగత్ సింగ్ నగర్ , టిడబ్లు ఆర్ జె సి స్కూల్ ను సోమవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా క్షేత్రస్థాయిలో పరిశీలిం చి ఇటీవల వరదల వలన హ రి ఓం నగర్ బ్రిడ్జి డ్యామేజ్ అ యినందున మరమ్మతులకు 12 లక్షలకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, పనులు త్వర గా ప్రారంభించి పూర్తిచేయాల ని ఆదేశించారు.అలాగే భగత్ సింగ్ నగర్ లో మిషన్ భగీరథ పనులు పరిశీలించి కేంద్రీయ విద్యాలయంనకు నీటి సరఫరా పూర్తిచేయాలని ఆదేశించారు. తిర్పెల్లి రామాలయం ను సంద ర్శించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రోడ్డు పనుల సమ స్యను అధికారులతో చర్చించా రు.ఖానాపూర్, అబ్దుల్లా చౌక్ పరిధిలో నీటి సరఫరా లేని కా లనికి వేరే వార్డు ద్వారా ఇంట్రా కనెక్షన్ పూర్తిచేసి నీటి సరఫరా అందించాలని సూచించారు. అమృత్ 2.0 లో భాగంగా టీ డబ్లు ఆర్ జె సి పాఠశాల పరి ధిలో నీటి ట్యాంక్ నిర్మాణ ప నులు లేబర్ లను పెంచి త్వర గా పూర్తిచేయాలని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమి షనర్ సీసీఎన్ రాజు, తదితరు లు ఉన్నారు.



# వైద్య విద్యలో సీట్లు సాధించిన జిల్లా మైనారిటీ విద్యార్థుల ప్రతిభ అభినందనీయం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 ప్రజా జ్యోతి:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మైనారిటీ విద్యాసంస్థలలో విద్య అభ్యసించి వైద్య విద్య (ఎం.బి.బి.సి.)లో సీట్లు సాధించడం అభినందనీయమని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో వైద్య విద్యలో సీట్లు సాధించిన విద్యార్థులను శాలువా మొక్కలతో అభినందించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కాగజ్ నగర్ లోని బాలుర మైనారిటీ విద్యాసంస్థలలో చదివి వైద్య విద్యలో సీటు సాధించిన సయ్యద్ అంజద్ అలీ, సయ్యద్ ఇక్రాముద్దీన్, సయ్యద్ అబుజార్ లను అభినందించారు. సీట్లు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి వైద్యులుగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సేవలందించాలని కోరారు. వీరి ప్రతిభ విద్యార్థులకు ఆదర్శనీయమని తల్లితండ్రులు మైనారిటీ గురుకులాలలో తమ పిల్లలను చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ నదీమ్ మైనారిటీ అకాడమిక్ సమన్వయకర్త రిజ్వాన్ విజిలెన్స్ అధికారి తాహెర్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ జబ్బర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పిడుగుపాటుకు రైతు ఎద్దుల మృతి



**కౌటాల 06 అక్టోబర్ (ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని ముత్తంపేట్ గ్రామంలో దుర్ఘటన చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగుపడి స్థానిక రైతు బెండరే శ్యామ్‌రావ్ కు చెందిన రెండు ఎద్దులు మృతి చెందాయి. సుమారు 80 వేల రూపాయల విలువైన ఎద్దులు ప్రాణాలు కోల్పోవడంతో రైతు తీవ్ర వేదనకు గురయ్యాడు.దఈ సంఘటనతో ముత్తంపేట్ గ్రామంలో విషాదం నెలకొంది. రైతు శ్యామ్‌రావ్ మాట్లాడుతూ, తనకు ఉన్న ఏకైక ఆస్తి ఎద్దులేనని, అవి మృతి చెందడంతో తన జీవనాధారం కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారాని కై ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ

బాధితుల ఫిర్యాదులను స్వీక రించి, అధికారులకు ఫోన్ ద్వా రా సూచనలు

సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే 32 ఫిర్యాదుల స్వీకరణ,

పరిష్కారానికి సిబ్బందికి వెం టనే ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 5, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, సు దూర ప్రాంతాల వారు జిల్లా కేం ద్రంలోని పోలీస్ ముఖ్య కార్యా లయంలో సమస్యల పరిష్కా రానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ ని సంప్రదించారు. యధావిధిగా ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కా ర్యాలయం లో గ్రీవెన్స్ డే కార్య క్రమం నిర్వహించడం జరిగింద ని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చిన బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని, సంబంధిత పోలీస్ అధికారు లకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమ స్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత న మ్మకం పెరుగుతుందని సూచిం చారు. ఎలాంటి సందర్భం లో నైనా జిల్లా పోలీసు యంత్రాం గం ప్రజల సేవలకై అందుబా టులో ఉంటూ విధులను నిర్వ ర్తిస్తుందని సూచించారు. అం దిన ఫిర్యాదులలో భూ సమ స్యలు, నకిలీ దస్త్రావేజులతో రిజిస్ట్రేషన్ల సమస్యలు, కుటుం బ కలహాలు, భార్యాభర్తల స మస్యలు, పోలీస్ స్టేషన్ లో కేసుల పురోగతి, తదితర అం శాల పై ఫిర్యాదులు స్వీకరించా రు. వాటితో పాటు సివిల్ తగా దాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ రోజు జిల్లా నలుమూలల నుం డి 32 ఫిర్యాదుల ను స్వీకరిం చారు. సుదూర ప్రాంతాల వా రు జిల్లా ఎస్పీకి నేరుగా సంప్ర దించాలంటే 8712659973 కి వాట్సాప్ ద్వారా సమాచారం ఫిర్యాదులను తెలియజేయ వ చ్చున్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యా దుల విభాగం అధికారిని జై స్వాల్ కవిత సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పార్కు మరింత సుందరీ కరణ కు కలెక్టర్ అనుమతి

**త్వరలో చెట్లకు వేలం పాటలు**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణం లో గల గాంధీ పార్క్ ఆవరణలో ఉన్న ఉసిరి బ్లాక్ లో పెరిగిన సుబా బుల్ చెట్లను, గుల్మోహర్ తొ లగించి, పార్క్ సుందరీకరిం చుట కొరకు జిల్లా కలెక్టర్ %d% చై ర్మన్ రాజర్షి షా గాంధీ పార్క్ అనుమతినిచ్చారు.పార్క్ లో అధికంగా పెరిగిన చెట్లు సంద ర్శకులకు నడిచేవారికి ఇబ్బంది కలిగిస్తున్న కారణంగా ఇట్టి సు బాబుల్ , గుల్మోహర్ చెట్లను తీసివేసి వాటి స్థానంలో సంద ర్శకులకు ఇష్టమైన మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టబడు తుంది. కాబట్టి పైన తెలిపిన చెట్లను తీసుకొని అమ్ముకొను ట కొరకు ఈ నెల 10 న ఉద యం 11.00 గంటలకు గాంధీ పార్క్ ఆవరణ లో బహిరంగ వేలం నిర్వహించ బడుతుంద ని,ఆసక్తి గల కట్టె వ్యాపారులు రూ. లక్ష ధారావతు గా చెల్లిం చి వేలంలో పాల్గొన వలసింది గా కలెక్టర్ కోరారు. గాంధీ పా ర్కులోని సుబాబుల్ , గుల్మో హర్ చెట్లను పూర్తిగా వేర్లతో స హా తొలగించి భూమిని చదు ను చేసి ఇవ్వాలని,వేలంలో పాల్గొన్న మిగతా వ్యాపార స్తుల యొక్క ధారావతు సొ మ్ము తిరిగి వేలం తరువాత ఇవ్వబడుతుంది అని పేర్కొ న్నారు. ఇతర వివరాల కొరకు జిల్లా ఉద్యాన. %d% పట్టు పరిశ్ర మ అధికారిని సంప్రదించాలని (8977713928)లేదా 9440 765485, 984991 3061, మొబైల్ నంబర్లను సంప్రదించ వచ్చని తెలిపారు.

# రానున్న ఎన్నికలకు పూర్తిగా సంసిద్ధమై ఉండాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** రానున్న ఎన్నికలకు పూర్తిగా సిద్ధం గా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదే శించా రు. ఎన్నికల నియమావళి, నిబంధనలపై సిబ్బందికి పలు సూచనలను ఇచ్చారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని మోడల్ కూడా కండక్ట్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఇదివరకే ప్రత్యేక పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని అక్రమంగా డబ్బు మద్యం ఇత ర ఎన్నికలను ప్రభావితం చేసే బహుమతుల రవాణా పూర్తిగా నిషేధం విధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమస్య లను సృష్టించే వారిని రౌడీలను సస్పెక్ట్ లను తక్షణమే బైండోవ ర్ చేయాలని ఆయన సూచిం చారు. శాంతిభద్రతలకు విఘా తం కలగకుండా చర్యలు చేప ట్టాలని ఆదేశించారు.రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించడానికి ముం దస్తు చర్యలో భాగంగా సోమ వారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరం లో జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, సర్కిల్ అధికారు లు, డిఎస్పీల తో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స మావేశం ఏర్పాటు చేశారు. ఇం దులో సూచనలు ఇవ్వడం జరి గింది. ఎన్నికలలో ఏ ఒక్క అ వాంఛనీయ సంఘటనలు చో టు చేసుకోకుండా నిష్పక్షపా తంగా ప్రజలకు నిజాయితీతో విధులు నిర్వర్తించి ఎన్నికలను సమిష్టి కృషితో పూర్తి చేయాల ని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయ డానికి ముందస్తు చర్యల్లో భా గంగా పలువురు నేరస్తులను, సమస్యలను సృష్టించే వ్యక్తు లను, రౌడీలను, సస్పెక్టను బైండోవర్ చేస్తూ ఉండాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి, అక్ర మంగా మద్యం, డబ్బు, ఎన్నిక లను ప్రభావితం చేసేలా ఉండే టువంటి బహుమతులను రా కుండా చెక్ పోస్టును ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగు తుందన్నారు. ఎన్నికల నియ మావళిని పోటీ చేసే ప్రతి ఒక్క రు పాటించాలని నిబంధనలు, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకా రం చర్యలు తీసుకోవాలని సూ చించారు. ఎన్నికలలో ఫ్లయిం గ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి టీమ్స్, ఎఫ్ ఎస్ టి టీమ్స్ ఏర్పాటు చే సి నిబంధనలు అతిక్రమించ కుండా పర్యవేక్షించడం జరు గుతుందని, సమసాత్మక ప్రాం తాలను, సమసాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిలో ప్ర త్యేక చర్యలు చేపట్టాలని, ప్రజ లకు ముందుగానే అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఎక్కువ బందోబ స్తు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘ టన చోటు చేసు కోకుండా జా గ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ వ్యక్తుల వద్ద ఉన్నటువంటి గన్ లైసె న్సుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిపై తగు చర్యలను చేప ట్టాలన్నారు. సోషల్ మీడియా లో దుష్ప్రచారం జరగకుండా, మరియు వదంతులను వ్యాప్తి చేయకుండా ప్రత్యేకమైన బృం దం ఏర్పాటు చేసి పర్యవేక్షిం చాలని సూచించారు. సమ స్యాత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మా ర్చులు, రూట్ మార్చ్ల నిర్వహించి ప్రజలలో విశ్వాసం పెంచేలా పోలీసు పట్ల నమ్మకం పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమావేశాలు, సభలు ఏర్పా టు చేయాలన్న ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నిబంధనను పాటించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల ను సెక్టార్ల వారీగా విభజించి రూట్ బందోబస్తును సక్రమంగా నిర్వర్తించేలా సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్వోలు, డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి.ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**జన్నారం,అక్టోబర్6(ప్రజాజ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం ఎంపిటీసీలుగా పోటీచేసే ఆశావాహులతో గ్రామాల వారిగా మాట్లాడారు.అదే విధంగా ఎంపిటీసీ పరిధిలోగల కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు.గత ఎన్నికల్లో బీజేపీ చేసిన ఓట్ చోరీ గురించి కార్యకర్తలు వివరించి సంబం ధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారయణ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ముజాఫర్ ఆలీఖాన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసిఉల్లా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీశ్,పార్టీ నాయకులు ఏనుగు సుభాష్ రెడ్డి, ఇందయ్య, రాజన్నయాదవ్. రమేశ్. శంకరయ్య, నందునాయక్, అజ్మత్ పాల్గొన్నారు.



# నిర్మల్ జిల్లాబిజెపి కమిటీలో ఖానాపూర్ ప్రాంత వాసులు

**ఖానాపూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ ఎన్నికలను నిర్వహించగా అందులో ఖానాపూర్ ప్రాంతానికి చెందిన ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిర్మల్ జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా నల్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా మదిరె శ్రీనివాస్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా గడ్డం రవీందర్ ఎన్నికైనట్లు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ నాయకులు విజయ కేతనం ఎగరవేసేలా కృషి చేస్తామన్నారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానికంగా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు . ఇందులో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం నిర్మా ణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి

**నూతనంగా నిర్మిస్తున్న కేంద్రీ య విద్యాలయ భవనాన్ని పరి శీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించా రు.జిల్లా కేంద్రంలోని నూతనం గా నిర్మించబడుతున్న కేంద్రీయ విద్యాలయ (కెవి) భవనాన్ని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా సోమ వారం పరిశీలించారు. భవన నిర్మాణ నాణ్యతను తనిఖీ చే యడంతో పాటు, కెవిఎస్ ప్ర ధాన కార్యాలయం (హెడ్ క్వా) సమర్పించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్ ) కు అనుగుణంగా నిర్మాణం కొన సాగుతున్నదా లేదా అనే విష యాన్ని నిర్ధారించేందుకు ప్రత్యే కంగా ఒక కమిటీని నియమిం చారు.ఈ కమిటీలో ఈఈ- ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్, మునిసిపల్ క మిషనర్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీ స ర్, ఎస్ ఈ- ఎన్ పి డిసి, అశో క్ అటుకాపురం, ప్రిన్సిపాల్ %×%/సి, కేవీ ఆదిలాబాద్ సభ్యులు గా ఉన్నారు.ఈ సమావేశంలో సిపిడబ్లుడి తరఫున, ఏ ఈ సి విల్, ఏఈ - ఎలక్ట్రికల్, సైట్ ఇంజనీర్ హాజరై, ప్రాజెక్ట్ పురో గతిపై వివరణ ఇచ్చారు. కలెక్ట ర్ నిర్మాణ నాణ్యతకు సంబం ధించి అవసరమైన సూచనలు అందిస్తూ, విద్యార్థులకు భవి ష్యత్లో సరైన పాఠశాల వా తావరణం అందించేందుకు చ ర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం ఉద్దేశించిన విధంగా, కేంద్రీయ విద్యాల యం విద్యా ప్రమాణాలకు తగిన వసతులతో నిర్మితమ వుతుందని ధృవీకరించేందుకు కమిటీ పనిచేస్తుంది" అని పే ర్కొన్నారు.



# పోలీసుల వైఖరి కి నిరసనగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సంపూర్ణ బంద్

**ఆసిఫాబాద్ జిల్లా ఫొటో జర్నలిస్ట్ అక్టోబర్ 06 ప్రజా జ్యోతి:** విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలోపోలీసుల వైఖరి కి నిరసనగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సంపూర్ణ బంద్ నిర్వహించడం జరిగింది పోలీస్లు విధిస్తున్న ఆంక్షలు నిరసనగా సోమవారం జిల్లా కేంద్రం లో అఖిలపక్షం,పలు సంఘాల పిలుపుమేరకు వ్యాపార సంస్థలు బందులో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన వినాయక నిమజ్జన వేడుకలు,బతుకమ్మ సంబరాలు,దుర్గ,శారద మాత నిమజ్జన వేడుకల్లో పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని పలువురు మండిపడుతున్నారు.దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో పోలీసులు అత్యుత్సాహాన్ని చూపెట్టడంతోపాటు మహిళల పట్ల అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.దీంతోపాటు పలువురుపై కేసు నమోదు చేయడంతో పాటు ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన డీజే లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు పెట్టడంతో



రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు మండిపడుతున్నారు. పండుగల పై పోలీసులు ఆంక్షల విధింపును విరమించుకోవాలని డిమాండ్ చేస్తు ఆసిఫాబాద్ పట్టణలో బందులో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలిపారు.

# ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ను కలిసిన సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**మంచిర్యాల ,6,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఎస్. నాగలక్ష్మి, ఐఎఎస్ ను సోమవారం సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ విజయవాడలోని విద్యుత్ సౌధా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై సమావేశమయ్యారు. ఈ సమావేశంలో శ్రీమతి నాగలక్ష్మి , సింగరేణి సంస్థతో ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ (ఎఫ్ఎస్ఏ ) కుదుర్చుకోవాలనే ఆసక్తి వ్యక్తం చేశారు. తమిళనాడు జెన్కో ఇప్పటికే 4.8 ఎం టి పి ఏ ఒప్పందం ను కుదుర్చుకున్న తర్వాత మిగిలిన ఎండ్ యూజర్ మాండేట్లో భాగంగా, నైనీ కోల్ బ్లాక్ నుండి విటిపిఎస్ , కొండపల్లి విద్యుత్ కేంద్రాల కోసం రైల్ %-%సి %-%రైల్ మార్గం ద్వారా ఎక్స్-మైన్ లిఫ్టింగ్ విధానంలో బొగ్గు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే, సింగరేణి సంస్థకు బకాయిలుగా ఉన్న 2000 కోట్ల చెల్లింపులను త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదనంగా ఆర్ టి పి పి



, ముదనూరు మరియు విటిపిఎస్ , కొండపల్లి విద్యుత్ కేంద్రాలకు రోజుకు 4 రేకులు జి -9 గ్రేడ్ బొగ్గు సరఫరా చేయాలని ఆమె ను కోరారు.

# ఎస్పీ, చేతుల మీదుగా పోలీస్ సిబ్బందికి రేయిన్ కోట్స్ పంపిణీ



**ఆసిఫాబాద్ జిల్లా ఫొటో జర్నలిస్ట్ అక్టోబర్ 06 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఐపీఎస్ పోలీస్ సిబ్బందికి మరియు హోంగార్డ్స్ సిబ్బంది శ్రేయస్సు కొరకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ కు ఉలెన్ జాకెట్లు, టీ-షర్టు, హోంగార్డ్స్ సిబ్బందికి రేయిన్ కోట్స్ అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వాతావరణ మార్పులు, శ్రమతో కూడిన విధులు, ఎప్పటికప్పుడు బయట పర్యటనల్లో ఉండే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన వస్తువులను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) పెద్దన్న స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ పాల్గొన్నారు

# ఘణంగా పువ్వుల బతుకమ్మ పండుగ

**కన్నుల పండుగగాఆదిలాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో బతు కమ్మ సంబురాలు**

**కుటుంబ సమేతంగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి ఉట్టి ప డేలా బతుకమ్మ వేడుకలను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ కుటుంబ సమేతంగా, ఉట్నూర్ అదనపు ఎస్పి కాజ ల్ సింగ్ ఐపీఎస్, పోలీసు అధి కారులు సిబ్బంది, హోమ్ గా ర్డ్స్ సిబ్బంది, వివిధ పోలీస్ వింగ్స్ లో పని చేసే మహిళా పోలీసులు,బతుకమ్మ పండుగ సంబరాలల్లో ఉత్సాహంగా పా ల్గొన్నారు. జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలి సి బతుకమ్మ సంబరాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తో కలిసి బతుకమ్మ సంబు రాలలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ పోలీసు వారి కుటుంబ స భ్యులతో బతుకమ్మ ఆడడం ఇంత మంది కుటుంబ సభ్యుల ను కలిసినందుకు వారితో బ తుకమ్మ సంబరాల్లో పాల్గొన్నం దుకు ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ సంస్కృ తికి అద్దం పట్టే బతుకమ్మ వే డుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రా చుర్యం పొందటం గొప్ప విష యమని తెలిపారు.పువ్వుల పండుగ తెలంగాణ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం ఆనందకరమని తెలిపారు. జిల్లాలోని పోలీసు స్టేషన్ ల కార్యాలయాల సిబ్బంది బతు కమ్మలను అందంగా అలంక రించి తీసుకురావడం జరి గింది. అత్యంత సుందరంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులను ప్రచారం చేసి జిల్లా ఎస్పీ ప్రోత్సహించారు. బతుకమ్మలను పేర్చి ఆడు తూ ఐక్యత, ప్రేమను కలిపి రం గరిస్తూ మానవహారం ఏర్పరి చి పాటలు పాడడం జరిగింది. పాల్గొన్న మహిళలందరికీ బ హుమతులను ప్రధానం చేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్రా వు, డిఎస్పీలు, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ముఖ్యం గా మహిళ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి ని కలిసిన మాజీ ఎంపీసోయం

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణ రావు ను హైదరాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సే వా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు కలిశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్ని కల పై చర్చించారు. ఉమ్మడి ఆదిలాబాద్ వ్యాప్తంగా ఉన్న ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవా లని మంత్రి జూపెల్లి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకు లకు సూచించారు. ప్రతి కార్య కర్తల సైనికుల్లా పని చేసి పార్టీ గెలుపుకు కృషి చెయ్యాలన్నా రు. మాజీ ఎంపీ సోయం బా పూరావు వెంట వెంట మాజీ ఎమ్మెల్యే లు ఆత్రం సక్కు, రాథో డ్ బాపూరావు, పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, ఆసిఫాబాద్ ఇంచార్జ్ శ్యామ్ నాయక్, ఆదిలాబాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## హిందువులపై దాడి చేసిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలి



కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో దుర్గాదేవి నిమజ్జనం సందర్భంగా హిందూ మహిళలు మరియు పురుషులపై దాడి చేసిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, ఆసిఫాబాద్ లో హిందువులపై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి విరుద్ధం. దాడి చేసిన ఎస్సైపై తక్షణ చర్యలు తీసుకోవాలి. పోలీసు ఉన్నతాధికారులు దీనిపై వెంటనే స్పందించాలి అన్నారు. అదేవిధంగా ఈ రోజు ఆసిఫాబాద్‌లో జరుగుతున్న బంద్‌కు భారతీయ జనతా పార్టీ తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. జైనూర్ నుండి ఆసిఫాబాద్ వరకు హిందువులపై అణచివేతలు పెరుగుతున్నాయి. దీనిని అరికట్టాల్సిన బాధ్యత పోలీసు ఉన్నతాధికారులదే అని హరీష్ బాబు పేర్కొన్నారు.


## రాష్ట్రస్థాయి పండుగగా కొమురం భీమ్ వర్ధంతి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



ఆసిఫాబాద్ జిల్లా ఫోటో జర్నలిస్ట్ అక్టోబర్ 06 ప్రజా జ్యోతి : ఆదివాసుల ఆరాధ్య దైవమైన కొమురం భీమ్ వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడ జరిగిందని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 7వ తేదీ ఆశ్వయుజ పౌర్ణమి రోజున అధికారికంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ ప్రాంతంలో కొమురం భీం వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

## సినిమా చూపిస్తున్నారు వాటా ఇవ్వకుండా..



చెన్నూరు అక్టోబర్ 06(ప్రజాజ్యోతి): చెన్నూరు పట్టణంలోని శ్రీనివాస టాకీస్ లో తనకు రావాల్సిన వాటా ఇవ్వకుండా పట్టణానికి చెందిన కుర్మ మల్లాగౌడ్ కుటుంబసభ్యులు తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సోమవారం రోజున పట్టణంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంగళ కనకయ్య అనే వ్యక్తి గోడు వెళ్ళబోసుకున్నారు. గత ఇరవై ఏళ్లుగా కుర్మ మల్లాగౌడ్, కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్ తో కలిసి పట్టణ కేంద్రంలో శ్రీనివాస టాకీస్ నిర్వహిస్తున్నామని, అందులో తనకు 20శాతం వాటా రావాల్సి ఉండగా కుర్మ మల్లాగౌడ్ కుమారులైన కుర్మ రాజమల్లాగౌడ్, వెంకట స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్లు 6ఏళ్ల క్రితం తన వాటాను కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, 6ఏళ్ల క్రితం భయానాగా లక్షన్నర రూపాయల చెక్ ఇచ్చినప్పటికీ అది బౌన్స్ అయిందని, ఇప్పుడు తనకు రావాల్సిన మొత్తాన్ని ఇవ్వాలని వారి వద్ద మొర పెట్టుకుంటుంటున్నా అధికార పార్టీ నాయకులైన వారు తన పట్ల బెదిరింపులకు పాల్పడుతూ దిక్కున్నచోట చెప్పుకోమని దబాయిస్తున్నారని, వృద్ధాప్యంలో ఇంటి వద్ద సేద తీరాల్సిన తాను న్యాయం కోసం ఊర్లు పట్టుకొని తిరగాల్సిన దుస్థితి నెలకొంటుందని, ఇక తిరిగే ఓపిక లేక మంత్రి అనుచరుడైన కుర్మ రాజమల్లా గౌడ్ నుండి న్యాయం జరిగేలా చూడాలని పత్రికాముఖంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని వేడుకుంటున్నట్లు వెంగళ కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# జోనల్ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

కాగజ్‌నగర్ రూరల్: అక్టోబర్ 6 ( ప్రజా జ్యోతి): డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దీపక్ తివారీ (ఐ.ఎ.ఎస్), ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ బి. వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ నిర్వహించిన సబ్ జూనియర్ బాయ్స్ గర్ల్స్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఎంపిక పోటీల్లో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన యువ బాక్సర్లు అద్భుత ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 17 బాలుర విభాగంలో సి.హెచ్. బాబ్జీ (44%-%46 కిలోలు) ఫరాన్ ఖాన్ (46%-%49 కిలోలు) పి. సాయి గౌడ్ (63%-%66 కిలోలు) షేక్ అబ్దుల్ ఇలియాజ్ (60%-%63 కిలోలు) అండర్%-%17 బాలికల విభాగంలో టీ. సంజనా (54%-%57 కిలోలు) ఇవాళ్టి ఎంపికైన ఈ బాక్సర్లు జూలై 8 నుండి 10, 2025 వరకు నిర్మల్ జిల్లాలో జరిగే జోనల్ సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్లో పాల్గొంటారని జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు వి. మధు, కార్యదర్శి ఎం. శేఖర్, చైర్మన్ శివనాయర్, కోశాధికారి రామకాంత్ యాదవ్ తెలిపారు

# హైదరాబాద్లో హెచ్.పీ గ్యాస్ ఇంటింట సంబరాలు సెలబ్రేషన్ లాంచ్ చేసిన సౌత్ సెంట్రల్ ఎల్పీజీ జోన్ జనరల్ మేనేజర్ మహేష్ రామ్

**సిర్పూర్ (టి) హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్**




సిర్పూర్ (టి) అక్టోబర్ 6, ప్రజా జ్యోతి :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో డీలర్ ఖుర్షీద్ హుస్సేన్ మాట్లాడుతూ! హైదరాబాద్ హెచ్.పీ గ్యాస్ కార్యాలయంలో సౌత్ సెంట్రల్ ఎల్పిజి జోన్ జనరల్ మేనేజర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన హెచ్.పీ గ్యాస్ ఇంటింటా సెలబ్రేషన్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారని అన్నారు. హెచ్.పీ గ్యాస్ హెచ్ ఎల్ ఆర్ ఓ డి జి ఎం మనోజ్ గోయల్, సిఎస్సి ఎల్పిజి రో అసిస్టెంట్ మేనేజర్ మల్లపూడి సంపత్ రాజేష్,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సేల్స్ ఆఫీసర్లు గ్యాస్ డిస్ట్రి బ్యూటర్లు,సిర్పూర్(టి) హెచ్ పీ గ్యాస్ డీలర్ ఖుర్షీద్ హుస్సేన్ లతో కలిసి సౌత్ సెంట్రల్ ఎల్పిజి జనరల్ మేనేజర్ మహేష్ రామ్ మాట్లాడుతూ! రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్యాస్ వినియోగదా రులకు హెచ్.పీ గ్యాస్ ఇంటింటా సంబ రాలో భాగంగా గ్యాస్ స్టవ్ కొను గోలు పై లక్కీ డ్రా తీయడం జరు గుతుందని అన్నారు.స్టవ్ కొను గోలు చేస్తే లక్కీ కూపన్ తో పాటు రెండు స్క్రాచ్ కార్డు లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్డులను స్క్రాచ్ చేస్తే అప్రాన్ తో పాటు 10 గ్రాముల సిల్వర్ ఉందని అన్నారు.దాంతోపాటు లక్కీలో 100 కుక్కర్లు, 25 గ్రీన్ చీఫ్ డైనింగ్ సెట్స్,14 ఐదు గ్రాముల గోల్డ్ కాయిన్లు, పది వాషింగ్ మిషన్లు, పది కలర్ టీవీలు,5స్కూటీలు,ఉన్నాయని అన్నారు.ఈ లక్కీడ్రా కూపన్ లు గ్యాస్ వినియోగిస్తున్న వినియో గదారులకు కొత్త స్టవ్ కొనుగోలు చేయడంపై ఇవ్వడం జరుగు తుందని లక్కీ డ్రా లో విజేతగా నిలిచిన గ్యాస్ వినియోగ దారు లకు పైన తెలిపిన డ్రా లో ఉన్న ఆ ప్రాన్, 10 గ్రాముల సిల్వర్,100 కుక్కర్లు,25 గ్రీన్ చీఫ్ డైనింగ్ సెట్స్,5 గోల్డ్ కైన్ లు,10 వాషింగ్ మిషన్ లు,10 కలర్ టీవీలు,5 స్కూటీలు,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్యాస్ వినియోగదారులకు హెచ్.పీ గ్యాస్ ఇంటింట సంబ రాలో భాగంగా లక్కీలో విజేతగా నిలిచిన వినియోగదారులకు అందజేయడం జరుగుతుందని గ్యాస్ వినియోగ దారులు కొత్త స్టౌవ్ లు కొనుగోలు చేయాలని, కొత్త స్టవ్ కావాల్సిన గ్యాస్ విని యోగదారులు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో సంప్రదించాలని హెచ్పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ తెలిపారు.

# కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగం వెంటనే నిలిపివేయండి

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 6, ప్రజా జ్యోతి: జిల్లాలో చిన్నపిల్లలలో దగ్గును నియంత్రించేందుకు వినియోగించే కోల్డ్ రిఫ్ సిరప్ వాడకాన్ని వెంటనే నిలిపివేయాలని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? అనిత ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డి.జి.హెచ్.ఎస్.), తెలంగాణ రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ డైరెక్టర్ మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగించడం వెంటనే ఆపాలని, సిరప్ సంబంధిత నిల్వలు జిల్లాలో అందుబాటులో లేవని, జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మాసిస్టులు, ఏజెన్సీలు తమ వద్ద సిరప్ నిల్వలు ఉన్నట్లయితే వెంటే సమాచారం అందించాలని తెలిపారు. తమిళనాడులోని కాంచీపురం జిల్లాకు చెందిన శ్రేసన్ ఫార్మా మే 2025 నెలలో తయారు చేసిన బ్యాచ్ నం.ఎస్ఆర్-13 నుండి వచ్చిన కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగించడం వలన చిన్న పిల్లలలో అనారోగ్య సమస్యలు రావడంతో ఈ మందు నిషేధించడం జరిగిందని, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో అనేక మంది పిల్లల మరణానికి కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగంతో సంబంధం ఉండటంతో ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారం నమోదు చేసుకున్న అన్ని ఆసుపత్రులు, ఫార్మసీ కేంద్రాలు, చిన్నపిల్లల వైద్యులు, ప్రైవేట్ వైద్యుల వద్ద కోల్డ్ రిఫ్ సిరప్ లు ఉండరాదని, సిరప్ నిల్వలు కలిగి ఉన్న వారు జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో / టోల్ ఫ్రీ నం. 1800 599 6969 లో వివరాలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభావిత బ్యాచ్ సిరప్ నిల్వలను గుర్తించి, నిలిపివేయడానికి ఫార్మసీలు, హోల్ సేల్ వ్యాపారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తమ పరిధిలోని గ్రామాలలో ఉన్న ఫార్మసీల వద్ద ఉన్న సిరప్ ల వివరాలు తీసుకోవాలని తెలిపారు. 2 సం।।ల వయస్సు లోపు గల పిల్లలకు ఎలాంటి దగ్గు మందుల వినియోగానికి వైద్యులు సూచించరాదని, తల్లిదండ్రులు పిల్లల వైద్య నిపుణుల సూచన ద్వారా మాత్రమే మందులను వినియోగించాలని, ఫార్మాసిస్టులు / డ్రగ్గిస్ట్ లు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కాలుష్య కాగజ్ నగర్

**కాగజ్ నగర్ రూరల్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** కాగజ్ నగర్ పట్టణం తెల్లవారగానే మంచు కమ్ముకున్నట్లు కనిపిస్తోంది. కానీ అది ప్రకృతి సౌందర్యం కాదు.. ప్రజల ఊపిరిని ఆపేస్తున్న ఎస్పీఎం పేపర్ మిల్స్ నుండి వెలువడుతున్న దట్టమైన పొగమంచు విష వాయువులతో కూడిన కాలుష్యం. ఈ వాయు కాలుష్యం రోజురోజుకీ పెరిగిపోతోంది. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, పెద్దవారు శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు, కంటి దురద వంటి ఇబ్బందులతో బాధపడుతున్నారు. పంట పొలాలు కూడా ప్రభావితమవుతున్నాయి. పర్యావరణ చట్టాలను పక్కనబెట్టి మిల్స్ నిర్వాహకులు తమ లాభాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలా కొనసాగితే భారీ నిరసనలే మార్గం" అని హెచ్చరిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మిల్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రజలే రోడ్డెక్కి పోరాటం చేస్తారని హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఊటీలా అందం కాదు ఇది ఎస్పీఎం ముసురుతో ఊపిరాడని వాస్తవం

# సిర్పూర్[టి] బాలుర సాంఘిక సంక్షేమ కళాశాలను సిర్పూర్ [టి] లోనే

- పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రధాన రహదారిని సంభింప జేసి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు
- ఐదు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం ఇరువైపుల కిలోమీటర్ నిలిచిపోయిన వాహనాలు ఇబ్బంది పడ్డ ప్రజలు
- తాహసిల్దార్ రహీముద్దీన్ జోక్యం చేసుకొని భవన నిర్మా ణం అయ్యే వరకు తాత్కాలికం గా విద్యార్థులను కాగజ్ నగర్, విజయనగరం వసతి గృహాలకు తరలిస్తామని హామీ ఇవ్వడం తో ధర్నా విరమించిన ప్రజలు



**సిర్పూర్(టి) అక్టోబర్ 6, ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ తాలూకా హెడ్ కోటర్ సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల కళాశాలను సిర్పూర్ లోనే సాగించాలని విద్యార్థులతో కలిసి సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ముందు ధర్నాకు దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు కాగజ్ నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. ఐదు గంటలపాటు కొనసాగిన ధర్నాతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ఇరువైపుల కిలోమీటర్ దూరం నిలిచిపోయిన వాహనాలు ఇబ్బంది పడ్డ ప్రజలు ప్రిన్సిపాల్ డౌన్ డౌన్, కలెక్టర్ రావాలి తాహ సిల్దార్ రావాలి, సబ్ కలెక్టర్ రావాలి జిల్లా అధికారులు రావాలి అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ! వర్షాలు ఎక్కువ కురవడం వలన హాస్టల్లోని మెస్ , మరియు హాస్టల్ భవనం స్లాబ్ పెచ్చులు మొత్తము రాలుతు న్నాయని తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రిన్సిపల్ శ్రీనివాస్ అధికారులకు తెలియ జేసి విద్యార్థులకు పది రోజులు సెలవు ప్రకటించి అనంతరం ఈ హాస్టల్ శీతలావస్థలో ఉంది కనుక వేరే వేరే హాస్టల్లో వేరే జిల్లాలలో ఆరు చోట్ల విద్యార్థులను సెట్ చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక నెల లోపల మీ పిల్లలకు ఒక హాస్టల్ భవనం చూస్తాము మళ్లీ అందరిని ఒకే దగ్గర చేర్చి విద్యా ను కొనసాగిస్తామని చేస్తామని ప్రిన్సిపల్ విద్యార్థులను గృహాలకు తరలించారు. మూడు నెలలు లోపల భవనాన్ని నిర్మించి ఇక్కడే కొనసాగిస్తామని అధికారులు ఇచ్చిన హామీ హామీ గాని మిగిలిపోవడంతో మూడు నెలలు గడిచినప్పటికీ ఇప్పటివరకు అధికారులు అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ జిల్లాల్లో ఉన్న మా విద్యార్థులకు విద్య కొనసాగడం లేదని, సౌక ర్యాలు లేవని అంత దూరం చాలా ఇబ్బంది పడుతున్నామని మా వసతి గృహం రెండు మూడు రోజుల్లో నిర్మాణం చేపట్టి ఇక్కడే కొనసాగించాలని పట్టుబట్టారు. 5వ తరగతి,6వ తరగతి,7వ తరగతి విద్యార్థులను ఆసిఫా బాద్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్లోకి పంపించారని,అక్కడ పిల్లలకు సరైన సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. బాత్రూంలు మరుగుదొడ్లు సరిగా లేవని చాలా కంపుగా ఉన్నాయి శుభ్రపరిచే సిబ్బంది కూడా లేరని పిల్లలకు సరైన విద్య బోధన సరి గా లేదని ఒక సబ్జెక్టు చెప్పే టీచర్ ఇంకో సబ్జెక్టు చెప్పడం ఎలా సాధ్యమని అన్నారు.అక్కడ ముగ్గురు,నలుగురు తాత్కాలిక టీచర్లను మాత్రమే ఉన్నారని అన్నారు. జైపూర్ లో ఉన్న విద్యార్థులు కూడా ఎలాంటి సౌకర్యాలు లేదని మండిపడ్డారు ఇక్కడి నుండి విద్యార్థులను 6 వసతి గృహాల్లో తరలించిన అన్ని ఇదే పరిస్థితి దాపురించిందని దుయ్యబట్టారు.దీనితో విద్యార్థులు చదువులో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు సమయానికి భోజన సౌకర్యం కూడా లేకపోయింది. అక్కడ మెనూ ప్రకారం భోజనం అందించడం లేదు విద్యార్థులకు ఇచ్చే పండ్లు మరియు స్నాక్స్ మరియు కోడిగుడ్లు ఇవ్వడం లేదు.ఈ విషయంపై సిర్పూర్ ఎమ్మార్వో స్పందించి మాట్లాడడం జరిగింది. సెప్టెంబర్ 25 వరకు మీకు హాస్టల్ భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి భవనం ఏర్పాటు చేయలేదు .దసరా సెలవులు అయిపోయి పాఠశాలలు పునః ప్రారంభమైన ఇప్పటివరకు యధావిధిగా ఎక్కడి పిల్లలను అక్కడికి హాస్టల్లోకి పంపించలని మళ్ళీ టీచర్లు చరవాణి ద్వారా చెప్పడం జరుగుతుంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళ నకు గురవుతున్నారు.ఈ విష యం పై పలమార్లు జిల్లా పాలనా ధికారి దృష్టికి కూడా విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రిన్సిపల్ తీసుకువెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడం వలన అధికారులు సోషల్ వెల్ఫేర్ గురుకుల హాస్టల్ పై ఎందుకింత చిన్నచూపు చూస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయం పై నిర్లక్ష్యం చేస్తే పిల్లల పెట్టె లతో సహా రోడ్డుపై బైఠాయించి ధర్నా లు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. అప్పటికీ కూడా జిల్లా పాలన అధికారి స్పందించక పోవడంతో ఈరోజు పెట్టెలతో విద్యార్థులతో సహా తల్లిదండ్రులు సిర్పూర్(టి) ప్రధాన రహదారిపై రోడ్ జామ్ చేసి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిన ఈ ధర్నా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ఇరువైపులా ఒక కిలోమీటర్ల దూరం పొడవున వాహనాలు నిలిచిపోవడంతో ఆందోళన చేస్తున్న తల్లిదండ్రుల ను పోలీసులు అరెస్టు చేయడం తో పోలీసులు డౌన్ డౌన్,పోలీస్ జులుం నశించాలి అంటూ నినా దాలు చేశారు.సిర్పూర్(టీ) తహ సిల్దార్ జోక్యం చేసుకొని భవన నిర్మాణం చేపట్టే వరకు విద్యార్థు లను తాత్కాలికంగా కాగజ్నగర్, విజయనగరం హాస్టళ్లకు తరలిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# గంజాయి పండించినా,అమ్మినా, సేవించినా,వ్యాపారం చేసినా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు" -జిల్లా ఎస్పీ



**ఆసిఫాబాద్ జిల్లా ఫోటో జర్నలిస్ట్ అక్టోబర్ 06 ప్రజా జ్యోతి:** కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాలనే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ...., గంజాయి పండించే వారిపై,అమ్మేవారి పై, వ్యాపారం చేసే, రవాణా చేసే లేదా సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 51 కేసులు నమోదు చేసి, 95 మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం లో ఇప్పటివరకు జిల్లా పోలీస్ శాఖ 14.767 కిలోల డ్రై గంజాయి (అంచనా విలువ రూ.3,62,982) మరియు 472 గంజాయి మొక్కలు (అంచనా విలువ రూ.47,20,000) స్వాధీనం చేసుకున్నామని, డ్రై గంజా మరియు గంజాయి మొక్కల మొత్తం విలువ దాదాపు 50 లక్షల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. గంజాయి పండించే వ్యక్తులపై ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకం నిలిపివేయాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తున్నామని కూడా ఎస్పీ తెలిపారు. గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం తెలిసిన వారు 8712670551 లేదా డయాల్ 100 నంబర్కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారికి తగిన పారితోషకం అందించడం తో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ప్రజలు,ముఖ్యంగా యువత,గంజాయి మరియు మాదకద్రవ్యాల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని గమనించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.గంజాయి పండించడం,రవాణా చేయడం,వ్యాపారం చేయడం లేదా సేవించడం వంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# దండారి దర్బార్ ఉత్సవాల కు ముహూర్తం ఖరారు

**ఉత్సవ కమిటీ ఎన్నిక**

**కాసిపేట అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సల్పల వాగు వెంకటాద్రి గుడి వద్ద ప్రతి ఏటా నిర్వహించే దండారి దర్బార్ ఉత్సవాలు నిర్వహించడానికి సోమవారం స్థానిక ఆదివాసులు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దర్బార్ తేదీని ఖరారు చేసి నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు అక్టోబర్ 15 వ తేదీ బుధవారం సాయంత్రం లోపు దేవుళ్ళతో దండారి జట్లు సల్పల వాగు కి చేరుకోవాలని నిర్ణయించడం జరిగిందని 16 వ తేదీ గురువారం దర్బార్ ఉత్సవాలు జరపడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు అనంతరం నిర్వహణ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు కమిటీ మెంబర్లు అధ్యక్షులుగా కుంరం జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా ఆడే జంగు, వర్కింగ్ ప్రెసిడెంట్గా పెంద్రం హన్మంతు, గౌరవాధ్యక్షులుగా రాయిసిడం రామస్, ఉపాధ్యక్షులుగా పెంద్రం ప్రభాకర్, ఆత్రం జంగు, రాయిసిడం భీము, కనక గోవర్ధన్, సోయం సూరు, మడావి ధర్మారావు, సిడం గణపతి, కోశాధికారిగా మెస్రం రంజిత్, కార్యదర్శులుగా కుడ్మెత లక్ష్మణ్, కోట్నాక రాజేష్, ఆత్రం శ్రీనివాస్, రాయిసిడం రమేష్, సిడం రాజు, కుంరం జగ్గెరావు, ప్రచార కార్యదర్శిగా చిత్రం రాందాస్, మడావి మన్ మోహన్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు

